రాష్ట్రంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు బాటలు

ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పేర్కొన్నారు. చింతలపూడి మండలం ఊటసముద్రం ప్రభుత్వ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కోటీ 40 లక్షల కుటుంబాలకు ఆరోగ్య సురక్ష ద్వారా లబ్ధి చేకూరుతుందని చెప్పారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తోన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. వైద్యులు నిపుణులు సుధాకర్ బాబు, త్రివేణి, సీహెచ్ కిరణ్ చైతన్య, నరేష్‌లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తొలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎంపీపీ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, సర్పంచ్ కాకాని రాంబాబు, ఉపసర్పంచ్ శింగిరెడ్డి రాణి, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎంపీడీఓ మురళీకష్ణ, ఆసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్ ఎస్ భరత్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పట్టెన్నపాలెంలో..

జంగారెడ్డిగూడెం రూరల్: పట్టెన్నపాలెంలోని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ పసుపులేటి రత్నకుమారి, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు పాల్గొని మాట్లాడారు. వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, గృహ సారధులు పసుపులేటి నాగార్జునరావు, గంగారత్నం, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బల్లే రామకృష్ణ, ఎంపీడీఓ కె.విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి : ఊటసముద్రం శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎలీజా



ద్వారకాతిరుమల: జాజులకుంటలో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలారి



పోలవరం: సచివాలయం-2 పరిధిలో వైద్య పరీక్ష చేస్తున్న దృశ్యం



లింగపాలెం : అన్నపనేనివారిగూడెంలో మందుల కిట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కామవరపుకోట : రావికంపాడు శిబిరంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రమేష్



కొయ్యలగూడెం : దిప్పకాయలపాడులో చిన్నారులకు అన్నం తినిపిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓ, సర్పంచ్



జంగారెడ్డిగూడెం రూరల్ : పట్టెన్నపాలెంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత హరిబాబు

పోలవరంలో 365 మందికి వైద్య పరీక్షలు

పోలవరం రూరల్: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 365 మందికి వైద్య సేవలు అందించారు. సర్పంచ్ పాదం పుష్ప, ఎంపీడీఓ జి.శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, పాదం శ్యాం కుమార్, పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం

లింగపాలెం: పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష చేపట్టినట్టు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మట్టా సురేష్ అన్నారు. అన్నపనేని వారిగూడెంలో వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ డి.రవీంద్రబాబు, తహసీల్దార్ మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్ పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్య కల్పనే లక్ష్యం

కామవరపుకోట: ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కడిమి రమేష్ అన్నారు. రావికంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీఓ కె.శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి డి.సుబ్బారావు, డాక్టర్ సునీల్ వర్మ, ఎంపీటీసీ కనుమూరి అంజిరెడ్డి, కృష్ణ, వెంకటేష్, మోర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

అమ్మ ప్రేమ చాటిన మాతృమూర్తులు

కొయ్యలగూడెం: దిప్పకాయలపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీడీఓ ఆర్.బేబీ శ్రీలక్ష్మి, సర్పంచ్ సున్నం శాంతి కుమారీలు తమ మాతృత్వాన్ని చాటుకున్నారు. వీరు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న తల్లుల వద్దకు వెళ్లి, పిల్లలను తీసుకుని అన్నం కలిపి పెట్టారు. ఈ సమయంలో తల్లులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తల్లులు తిరిగి వచ్చేవరకు పిల్లలను లాలించి, ఆడించారు. ఈ శిబిరంలో 362 మంది రోగులు వివిధ పరీక్షలు, చికిత్సలు, ఔషధాలు పొందారు. ఇందులో 11 మంది రోగులకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఉన్నత ప్రభుత్వ హాస్పిటల్స్‌కి రిఫర్ చేసినట్లు కొయ్యలగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్తేరు రాణి పేర్కొన్నారు.

ఆరోగ్య భద్రతే లక్ష్యం

ద్వారకాతిరుమల: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమల మండలం జాజులకుంటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యమన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ బత్తుల బేబి, ఎంపీటీసీ వసంతాటి లక్ష్మి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మురళీ, దొప్పసాని రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాషా, బొండాడ వెంకన్నబాబు తదితరులున్నారు.

పథకాలతో అన్నివర్గాల ప్రజలకూ లబ్ధి



గంగినీడుపాలెంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలిస్తున్న తెల్లం బాలరాజు

ఎమ్మెల్యే బాలరాజు

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధిచేకూరేలా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. టి.నరసాపురం మండలం బండివారిగూడెం పంచాయతీ పరిధిలో నాయకులగూడెం, గంగినీడుపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆయా కుటుంబాలకు ఎంత మేలు చేకూరింది, ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రజారోగ్యానికి భరోసా

ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. గంగినీడుపాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యులతో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. తొలుత వెల్‌నెస్ సెంటర్‌ను బాలరాజు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, దాసరి రాంబాబు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, పామాయిల్ ఓఈఆర్ కమిటీ డైరెక్టర్ తూమ్మూరి శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం చైర్మన్ డి.రాంబాబు, దేవరపల్లి ముత్తయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఆచంట నాగమణి, యర్రా గంగాధర రావు, నోముల సత్తిబాబు, దాసరి ధర్మం, దాసరి దేవానంద్, జిల్లా గిరిజన సంఘం నాయకులు కురసం నిరీక్షణరావు, తొమ్మిదేళ్ల శ్రీను, సర్పంచ్ నాళం తిరీష, నాళం కాశి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



ద్వారకాతిరుమలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సూచించారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన «ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి» కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తేనే సంక్షేమ, సుపరిపాలన సాధ్యమవుతుందని చెప్పారు. నాలుగున్నరేళ్లలో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, వాటి వల్ల పేదలకు చేకూరిన లబ్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని కోరారు. హోదాకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పార్టీ సూచించిన బాధ్యతలను తప్పనిసరిగా నిర్వర్తించాలన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలుచేయకుండా మోసం చేసిన వైనాన్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, సొసైటీ చైర్‌పర్సన్‌లు గుర్రాల లక్ష్మణ్, చెరుకూరి ప్రసాదరావు, మానుకొండ సుబ్బారావు, బొండాడ వెంకన్నబాబు, డీజే రాజు, అల్లాడ హరేరామకృష్ణ, దాకారపు అగ్గియ్య, దాసరి ఏసురత్నం, ఆచంట బన్ను, నల్లంటి రామారావు, ఉక్కుర్తి వెంకట్రావు తదితరులున్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ బుజ్జిబాబు

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా వర్జీనియా ధరలు ఆధారపడి ఉంటాయని, గత సీజన్‌లా అన్ని సీజన్లు ఉండవని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఆదిశేషయ్య అన్నారు. జంగారెడ్డిగూడెం వర్జీనియా వేలం కేంద్రం-1, -2 పరిధిలో పొగాకు పైరుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు ఆర్ఎం ఆదిశేషయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆదిశేషయ్య మాట్లాడుతూ గత సంవత్సరం అంతర్జాతీయంగా పొగాకు దిగుబడి తగ్గినందున భారతదేశంలోని పొగాకుకి డిమాండ్ పెరిగిందని చెప్పారు. గతేడాదివలే పొగాకు డిమాండ్ ఉండదని, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని రైతులకు సూచించారు. ఏడీఏ పీజీ బుజ్జిబాబు మాట్లాడుతూ 365 రోజులు పంటనిచ్చే ఆయిల్‌పామ్ పంటవైపు మొగ్గు చూపాలన్నారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ భారతి లక్ష్మి మాట్లాడుతూ చిరుధాన్యాలు వైపు రైతులు ఆలోచించాలని, అంతర్జాతీయంగా రాబోయే రోజుల్లో చిరుధాన్యాలకు మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ పొగాకు పంటకు బోర్డు ఉన్నందున రైతులకు రుణాలు ఇస్తున్నారని, ఇతర పంటలకు కూడా బోర్డు ఏర్పాటు చేయాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చెరుకు, పప్పు ధాన్యాలను రైతులు విరివిగా సాగుచేయాలని సూచించారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త ఫణికుమార్ మాట్లాడుతూ మల్టిపుల్ క్రాపింగ్ సిస్టమ్ ద్వారా కొబ్బరి - కోకో, పామ్‌ఆయిల్ - కోకో సాగు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో వర్జీనియా వేలం కేంద్రం-1 నిర్వహణాధికారి బి.శ్రీహరి, వేలం కేంద్రం-2 నిర్వాహణాధికారి సురేంద్ర, రైతు సంఘ నాయకులు రెడ్డిబాబు, పరిమి రాంబాబు, వామిశెట్టి హరిబాబు, ఘంటసాల గాంధీ, రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సంఘం భవన నిర్మాణానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం: పట్టణంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధ సంస్థ స్థానిక బాపూజీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వృద్ధుల కోసం క్లబ్ ఏర్పాటు చేస్తామని, వసతులు కల్పిస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటామని చెప్పారు. వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు ఆదరించాలని కోరారు. వృద్ధుల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం నెలకు రూ.2750 పింఛన్ ఇస్తుండగా, జనవరి నుంచి రూ.3 వేలు వస్తాయని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ఉచితంగా వైద్యం, పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. దాతల సహకారంతో 100 మంది పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు, పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, కౌన్సిలర్ ఎల్.వెంకటేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీసీహెచ్ ప్రభాకర్, బాపూజీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కుకునూరి రామచంద్రరావు, అధ్యక్షుడు కుప్పాల కోటేశ్వరరావు, కార్యదర్శి దల్లి కేదారేశ్వరరెడ్డి, ఎస్.రాధాకృష్ణమూర్తి, బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఆహ్వానపత్రం విడుదల

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారి దివ్యసన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 15 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రాన్ని ఆయన విడుదల చేశారు. వీరంపాలెం బాలా త్రిపురసుందరి పీఠం ఆధ్యాత్మిక ప్రతినిధి ఈమని శశికుమార్, ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎస్ ధనకుమార్ ఆలయ విశిష్టతను వివరించారు.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన **తుమ్మల గోవర్ధనరావు** తండ్రి: **లక్ష్మీనారాయణరావు** ఆర్.ఎస్.నెం.481లో 224 గజములకు చెందిన 7824/2011 దస్తావేజు, ఆర్.ఎస్.నెం.416లో 240 గజములకు చెందిన 328/2011 దస్తావేజు ఆర్.ఎస్.నెం.481లో 200 గజములకు చెందిన 4625/2011 దస్తావేజులు పోయినవి దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు. సంప్ర: 9912475369

బాలుర వసతి గృహం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ వంటి పల్లి విజయ కృష్ణ

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు వంటిపల్లి విజయకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం సిబ్బంది, విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార ధాన్యాల నిల్వ వివరాలు, మెనూ అమలవుతోందో లేదో ఆరా తీశారు. విద్యార్థులు భోజనం చేసే వరకు ఉండి ఆహారం రుచి, నాణ్యత, పరిమాణం, మెనూ అమలు, మంచినీటి సదుపాయం తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా గదులు, మరుగుదొడ్లు లేవని సౌకర్యాల కల్పన దిశగా సంబంధిత అధికారులకు నివేదిక సమర్పిస్తానని విజయకృష్ణ తెలిపారు.

అవకతవకలపై విచారణ చేపట్టాలి

కొయ్యలగూడెం: జగనన్న భూ రక్ష భూ సర్వేలో కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేట గ్రామంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు నాయకులతో కలిసి రెవెన్యూ అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ అబ్బు సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ అప్పారావు, ఇళ్ల నరసయ్య పాల్గొన్నారు.

విజ్ఞాన గ్రంథాల పఠనంతో మేధస్సు

జంగారెడ్డిగూడెం: విజ్ఞానం, ఆధ్యాత్మిక, మేధస్సునిచ్చే పుస్తకాలు, గ్రంథాలను చదివే అలవాటు చేసుకోవాలని సీఐ పి.రాజేష్ సూచించారు. శుక్రవారం స్థానిక అశ్వారావుపేట రోడ్‌లోని సీఎస్ఐ చర్చి వద్ద విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార గ్రంథాలయాన్ని సీఐ రాజేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఎం.గంగాధర్, సీపీఐ మండల కార్యదర్శి జేవీ రమణ రాజు, మండల కౌన్సిల్ సభ్యుడు పి.బాలకృష్ణ, ఎం.మోహన్, కె.వెంకట్, సంచార వాహన నిర్వాహకులు అజయ్‌కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ సేవలో ఎమ్మెల్యే ఎలీజా

చింతలపూడి: స్థానిక ముత్యాలమ్మవారిని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పేదల కోసం పాటుపడుతోన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని, గ్రామంలో పంటలు పండాలని, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే ఎలీజా తెలిపారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



నాగేశ్వరరావు(ఫైల్)

ద్వారకాతిరుమల: వ్యక్తి అదృశ్యంపై స్థానిక పోలీస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. మండలంలోని పంగిడిగూడెంకు చెందిన గుర్రం నాగేశ్వరరావు గత నెల 30 నుంచి కనబడటం లేదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై టి.సుధీర్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబర్ 94407 96653కు తెలియజేయాలని కోరారు.

క్లుప్తంగా

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

కామవరపుకోట: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, కామవరపుకోట మండలం రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు బిరుదుగడ్డ నాగేశ్వరావును ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏలూరులో జిల్లా పరిషత్ సమావేశ మందిర ఆవరణలో, రాష్ట్ర డెమొక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి, పీఆర్‌టీయూ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గౌస్ కుటుంబీకులకు పరామర్శ

చింతలపూడి: స్థానిక ముస్లిం మత పెద్దలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సయ్యద్ గౌస్ (78) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. గౌస్ మృత దేహాన్ని ఎమ్మెల్యే ఎలీజా శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. గౌస్ కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. పార్టీ శ్రేణులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించాలి

జంగారెడ్డిగూడెం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన సీఐ



ఎమ్మెల్యే తలారికి మొక్కను ఇస్తున్న సీఐ

ద్వారకాతిరుమల: ఎమ్మెల్యే తలారి వెంకట్రావును భీమడోలు సీఐ బి.భీమేశ్వర రవికుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఆయన శ్రీవారి క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు. అర్చకుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. అనంతరం భీమడోలు పోలీస్టేషన్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ద్వారకాతిరుమలలో ఉన్న ఎమ్మెల్యే తలారిని కలిసి, మొక్కను అందజేశారు. ఆయన వెంట ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ తదితరులున్నారు.

ఎంపీ శ్రీధర్‌ను కలిసిన నాయకులు



ఎంపీ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం: ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను వైఎస్సార్‌సీపీ జంగారెడ్డిగూడెం నాయకులు ఏలూరులోని ఎంపీ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ నాయకులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్, జేసీఎస్ ఏలూరు జిల్లా కన్వీనర్ చింత అనిల్‌కుమార్ గౌడ్, శివరావ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, రఫీ, దోరపల్లి విజయ్, పెద్ద కాపు, సొసైటీ మాజీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్

జంగారెడ్డిగూడెం: ఈ నెల 18, 20 తేదీల్లో డాంగే నగర్ అర్బర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. 18న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9, 10 సచివాలయాల పరిధిలోని ప్రజలకు శ్రీనివాసపురం రోడ్‌లోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, 20న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 7, 8 సచివాలయాల పరిధిలోని ప్రజలకు అశ్వారావుపేట రోడ్‌లో జెడ్పీ బాలుర హైస్కూల్ శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ-క్రాప్ నమోదు పూర్తి

లింగపాలెం: మండలంలో 18,600 ఎకరాల్లో రైతులు సాగుచేసిన వివిధ పంటల ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని ఏలూరు జిల్లా డీఏఓ వై రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన భోగోలు, రంగాపురం, ములగలంపాడు తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏడీఏ బి.నాగకుమార్, ఏఓ మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈకేవైసీ చేసుకోవాలి

బుట్టాయగూడెం: ఖరీఫ్‌లో పంట పంట వివరాలను తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ బి.సుమలత రైతులకు సూచించారు. బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం, రెడ్డిగణపవరం పరిధిలో ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు.